# కస్తూర్బా కష్టాలు తీర్చాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/చింతపల్లి** : మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, సరైన మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ త్రిపాటికి వినతి పత్రం అందించారు. పాఠశాల ప్రారంభమయి పది సంవత్సరాలు కావస్తున్నా ప్రహరి గోడ లేక విషపు పాములు పాఠశాలలోకి చేరి బాలికలు ప్రాణభయంతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. నేటికీ త్రాగు నీరు, ఆటస్థలం, క్రీడ సామగ్రి లేక విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వివరించారు. పాఠశాలలో మెనూ పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాస్మొటిక్ బిల్లులు అందక బాలికలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థినిల సమస్యలు పరిష్కరించి వెంటనే న్యాయం చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజ్‌కుమార్, శివ ఎంఎస్‌ఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 03 డిసెంబరు, 2024 | పేజీలు : 4


# ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీ ప్రారంభం






## భువనగిరి జిల్లాలోవర్చువల్ విధానం ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసిన సిఎం

**ప్రజాపక్షం/యాదాద్రి** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి పట్టణంలోని పగిడిపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపి రాజేష్ చంద్ర, కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డితో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లడుతూ ఆరోగ్య శాఖలో 7,774 పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రజాపాలన దినోత్సవం వేడుకల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఉత్సవాలను చేపట్టిందన్నారు. యాదాద్రి మెడికల్ కాలేజీలో 50 సీట్లు నర్సింగ్ కాలేజీకి 60 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామానుజ రెడ్డి, జిల్లా వైద్య అధికారి మనోహర్, ఫ్యాకల్టీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నర్సింగ్ విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లూ... రోడ్డు పనుల్లో వేగం పెంచండి

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/అనంతగిరి:** కాంట్రాక్టర్లు, అధికారులు రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రం నుండి చనుపల్లి వరకు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి తలపెట్టిన డబుల్ బీటీ రోడ్డు పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు స్థానిక ఎంఎల్‌ఏ పద్మావతి రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతగిరి మండల కేంద్రానిక నలువైపులా డబుల్ రోడ్డుతో సుందరంగా మారబోతుందని, అనంతగిరి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు మహార్దశ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోఓ నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ వేనేపల్లి చందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు బుర్రా పుల్లారెడ్డి, చుండూరి వెంకటేశ్వర్లు, కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, బాబునాయక్, ముత్తినేని కోటేశ్వరరావు, వెంకటరెడ్డి, దేగబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం.... ఆరబోతకు అవరోధం!

## రోడ్లపై పోసిన ధాన్యం వర్షాలతో అతలాకుతలం...

## రెండు రోజులుగా రోడ్లపైనే ధాన్యం..

## దళారులకు అడ్డాగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు...



**ప్రజాపక్షం/ హాలియా:** అమ్మ పోతే అడవి కొనబోతే కొరివి అన్నచందంగా మారింది ఆయకట్టు రైతుల పరిస్థితి. ధాన్యం చేతికి వచ్చిందని సంబరపడాలో... పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక అవస్థలు పడాలో అర్థం కాని స్థితిలో రైతులు సతమతం అవుతున్నారు. ఒకవైపు వర్షాలు... మరోవైపు మిల్లర్ల కొర్రీలు వెరసీ అన్నదాత ఆవేదనకు లోనవుతున్నాడు. పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నానా ఇబ్బందులు పడుతున్నారు. గిట్టుబాటు ధర కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు దళారులకు అడ్డగా మారాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షపు జల్లులు రైతుల పాలిట శాపంగా మారాయి. రైతులు పండించిన దాన్యంలో తేమశాతం రాక వారు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోశారు. ఆరవసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పరిశీలించగా అవి తేమ శాతం రాలేదని అధికారులు చెప్పడంతో తిరిగి వాటిని ఆరబెడుతున్నారు. ఈ క్రమంలో అనుకోని అకాల వర్షాలు కురియడంతో తేమ కోసం ఆరబోసిన ధాన్యం కూడా ఈ వర్షాలకు తడిసి ముద్ద కావటం రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది. కోసిన పంటలో కొద్దో గొప్పో తాలు గింజలు, పచ్చ ధాన్యం గింజలు ఉండడాన్ని మాత్రమే చూస్తున్న వ్యాపారులు గిట్టుబాటు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని కొంటున్నారు. ఇదేమని రైతులు ప్రశ్నిస్తే నీ ధాన్యం బాగాలేదు మాకు అవసరం లేదు అంటూ మిల్లర్లు బెదిరింపులకు పాల్పడుతూ ఆ రైతులు ధాన్యాన్ని ఎక్కడా అమ్ముకోలేకుండా చేస్తున్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న వారు తూతూ మంత్రంగానే వీటిని చూసి పోతున్నారు. మిల్లర్లు రైతులను బహిరంగంగా మోసం చేస్తున్నా పౌరసరఫరాల అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరు రైతులను ఆగ్రహానికి గురిచేస్తుంది. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు, కొనుగోలు కేంద్రాలలో అధికారులు చేస్తున్న మాయను అధికారులు పరిశీలించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను పట్టించుకోవాల్సిన అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తూ వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్న తీరు విచారకరం. ఇప్పటికైనా జిల్లా అధికారులు నెలలు చేస్తున్న మాయలో పడకుండా క్షేత్రస్థాయిలో రైతులు చేస్తున్న ఫిర్యాదులను పరిగణలకు తీసుకొని వాటిని పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సంగం డెయిరీ ఎదుట ఆందోళన



**ప్రజాపక్షం/ మిర్యాల-గూడ:** స్తానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామాల ప్రజలు సోమవారం సంగం డెయిరీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి తుంగపాడు గ్రామానికి చెందిన సుమారు వెయ్యి మంది ప్రజలు డెయిరీ వద్దకు చేరుకోని యాజమాన్యం తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న వీటీ డెయిరీని సంగం డెయిరీగా మార్పు చేసిన సందర్భంలో స్థానిక నాయకులతో చర్చించిన యాజమాన్యం స్థానిక నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పిస్తామని హామి ఇవ్వగా కాలయాపన చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డెయిరీలో కాలుష్యాన్ని నియంత్రించాలని, సామ్యతండాలోని ఈటీపీ ప్లాంట్‌ను తొలగించాలని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కోదాడ జడ్చర్ల రహదారిపై ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగడంతో రూరల్ సీఐ వీరబాబు సంఘటన స్థలానికి చేరుకోని సముదాయించినప్పటికీ ఆందోళన విరమించకపోవడంతో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హామీ మేరకు ఆందోళన విరమించారు.

# మైనార్టీ పాఠశాల సందర్శన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిందించాలన్నారు.



## వాయు కాలుష్యంపై అవగాహన

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వాయు కాలుష్యం దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాయు కాలుష్యంపై అవగాహన కల్పించి, కాలుష్యం వలన జరిగే దుష్పరిణామాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, సిహెచ్‌వో సుగుణబాయి, సూపర్‌వైజర్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రవి, లలిత, ఉపాధ్యాయులు జనార్ధన్, కట్టేనబోయిన శ్రీనివాస్, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవికి ఘనంగా సత్కారం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ కి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కరాటే శిక్షకుడు కారింగు రవికి సోమవారం చండూరు మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కారింగు రవి వద్ద కరాటే శిక్షణ పొందిన గాంధీజీ, గీత, కేజీబివి,మరియానికేతన్ కృష్ణవేణి పాఠశాలలకు చెందిన 6మంది విద్యార్థులు 23వ సన్ పవర్ మార్షల్ ఆర్ట్స రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించారు.

## ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ఉపాధి హామి కూలీలకు సౌకర్యాలు కల్పించాలని మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం అన్నారు. బొమ్మలరామారం మండల వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సమావేశం నాగినేనిపల్లి గ్రామంలో గుడుమ సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం మాట్లాడుతూ ఉపాధి హామీ రోజువారి వేతనం రూ.600 ప్రభుత్వం ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు ఉపాధి కల్పించాలని ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ఏడుజెర్ల సాయిలు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వడ్లకొండ భారతమ్మ, బొమ్మరపు నాగమణి పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో యెల్లంల సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూర్:** ఆలేరు పట్టణ కేంద్రంలోని కేబిఆర్ ఫంక్షన్ హాల్లో ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భైరపాక నర్సింగ్ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/దేవరకొండ :** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్త్రీనిధి, బ్యాంక్ లింకేజి, వడ్డీలేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి పథకాల ద్వారా 140 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మహిళా సంఘాల మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డిదని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి నాయిని జమున, అలివేలు, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, వెంకటయ్యగౌడ్, పిఏసిఎస్ చైర్మన్లు డా. వేణుధర్‌రెడ్డి, శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి అరుణ, లచ్చిరాం, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ, భావాని, పార్వతి, బిక్కు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, బద్య పాల్గొన్నారు.

# విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన విఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కె నగేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదు ట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేసి వివిధ ప్రభుత్వ శాఖల్లో పే స్కేల్ ఇస్తూ గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని అప్పట్లోనే 61 సంవత్సరాలు పూర్తయిన వీఆర్ఏల కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడానికి జీవో నెంబర్ 81 తీసుకువచ్చారని ఇంతవరకు జీవోను అమలు చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల కుటుంబాల వారసులు ఎంతో ఆశతో 16 నెలలుగా ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వీరి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కె నగేష్ కుమార్, జిల్లా నాయకులు ఎస్ కె జానీ, మహమూద్, శంకరయ్య, సుధాకర్, మట్టయ్య, రవి, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు 'ఆకాంక్ష' విద్యార్థి



**ప్రజాపక్షం/ హాలియా:** ప్రజా విజయోత్సవాల సందర్భంగా గత నెల 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించిన పాఠశాలల స్థాయి జిల్లా వ్యాసరచన పోటీల్లో హాలియా లోని ఆకాంక్ష పాఠశాల విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలకు రెస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. జిల్లా వ్యాసరచన పోటీల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు పోటీ పడగా జిల్లాలో మొత్తంలో ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు.ఇందులో భాగంగా ఆకాంక్ష విద్యార్థి మహమ్మద్ ఇలియాస్ ఎంపికైనట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు. ఇదిలా ఉండగా మండల స్థాయిలో ఇలియాస్ మొదటి స్థానం సంపాదించారు.ఈనెల మూడవ తేదీన హైదరాబాద్ లోని ఎస్సీఈఆర్టీ క్యాంపస్ లో జరిగే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో మహమ్మద్ ఇలియాస్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని అభినందించారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో శ్రీ లింగబసవేశ్వర స్వామి దర్శించుకున్న అనంతరం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు అబద్ధాలు 66 మోసాలపై తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో చేపట్టిన బైక్ ర్యాలీ నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో చంద్రశేఖర రావుల మించిన రేవంత్ రెడ్డి అని గత ఎన్నికల్లో రైతు భరోసా, మహాలక్ష్మి లో ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు వృద్ధాప్య పింఛను, పలు పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ బైక్ ర్యాలీలో మండల పార్టీ అధ్యక్షులు వింజమూరు ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జ్ సురకంటి జంగారెడ్డి, బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, ఓబీసీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, మండల యువ మోర్చా అధ్యక్షులు కే.వంశీ గౌడ్ పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టులకు అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఎస్ఓ ఎం. కవిత సోమవారం తెలిపారు. హిందీ సిఆర్టి , పిఇటి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన వారు ప్రస్తుతం విద్యా సంవత్సరానికి మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు రెండు రోజులలో తిరుమలగిరి కెజిబివి పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

## శక్తిపోల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేయనున్న శక్తి పోల్స్ కు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ ఐదు రోడ్ల కూడలిలో వెలుతురు సరిగ్గా లేకపోవడంతో పలువురు మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు శక్తి పోల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేగట్ట లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** సీఎం సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని బంగారిగడ్డ కు చెందిన బొడ్డోజు పాండరయ్య కు 12వేలు , ఎండి షాకీరాకు 32వేల ఐదువందలు , ఉడుతలపల్లి కి చెందిన మెరుగు ముత్తమ్మకు 27వేలు , మారగోని శంకర్‌కు 17వేలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం లబ్ధిదారుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు , ఇర్గి రాజు, సుంకరి శివనారి, బోయపల్లి సైదులు , బొడ్డు ముత్తయ్య , బొడ్డు ప్రభాకర్ , గంట తులసయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి కౌన్సిలర్ లక్ష్మీ

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మునిసిపాలిటి 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల లక్ష్మి శ్రీనివాస్ బిజెపి పార్టీని వీడి సోమవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కౌన్సిలర్ లక్ష్మి బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, ఆదిత్యలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, శ్రీశైలం, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.



## రూ.7.88 కోట్ల రుణమాఫీ జమ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల రైతుల ఖాతాల్లో రూ.2 లక్షల వరకు రుణమాఫీ కింద దాదాపు రూ.7.88 కోట్లను ప్రభుత్వం జమ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శైలజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదలలో భాగంగా మండల వ్యాప్తంగా 767 మంది రైతులకు గాను తీసుకున్న రుణ మాఫీ డబ్బులను ఖాతాలో జమ చేసినట్లు బ్యాంకులవారీగా వివరాలు వెల్లడించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పిఈటి నియమాకం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. అభ్యర్థులు డిగ్రి, బిపిఈడి పూర్తి చేసి జిల్లా వాసులై ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు 04/12/2024 నుండి 05/12/2024 వరకు కేజిబివిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక పద్దతిలో నియామకం జరుగుతుందని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన నల్ల చంద్రయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్‌లు చంద్రయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో నల్ల శంకరయ్య, మేడి అంజయ్య, పబ్బు మచ్చేందర్, పుట్టాల నరసింహా, రుద్రాల విక్కి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా క్రికెట్ పోటీలు

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి.మొత్తం 64 టీంలు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి.సోమవారం 6 జట్లు పాల్గొనగా మూడు మ్యాచ్లు నిర్వహించారు. నల్గొండ తాసిల్దార్ శ్రీనివాస్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.అనంతరం మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు.క్రికెట్ పోటీలను తిలకించడానికి యువత పెద్ద సంఖ్యలో ఎన్జీ కళాశాలకు తరలి వచ్చారు.నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ తో పాటు పలువురు క్రీడాకారులు క్రికెట్ కామెంట్రీ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, బోనగిరి ప్రభాకర్, ఆంగోతు ప్రదీప్ నాయక్, ముత్తినేని నాగేశ్వరరావు, ఏర్పుల రవి, ఏర్పుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 12వేల పింఛన్ పథకాన్ని అమలు చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** వ్యవసాయ కార్మికులకు రూ. 12వేల పింఛన్ ఇస్తామన్న పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎదుట ఎఐపికెఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ పి రాంబాబుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 55శాతం మంది వ్యవసాయ కార్మికులు ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం నెలకు రూ. వెయ్యి చొప్పున పింఛన్ను ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో బిఆర్ఎస్‌కు పట్టిన పరిస్థితినే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, గులాం హుస్సేన్, లింగయ్య, రజాక్, రాజ్ కుమార్, శంకర్, ప్రసాద్, రమేష్, విజయ్, ఉపేందర్, మోహన్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం




**ప్రజాపక్షం/యాదాద్రి :** డిసెంబర్ 1 నుంచి 9 తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపీ రాజేష్ చంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలసి ప్రారంభించారు. 104 మంది వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. జిల్లా జెఏసి చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ ప్రసాద్, తెలంగాణ, గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఖదీర్ మహమ్మద్, యూనియన్ కార్యదర్శి శ్రీకాంత్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్, పంచాయతీ కార్యవర్గ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, చైతన్య కృష్ణ, ఉద్యోగులు సంఘ నాయకులు రక్త దానం శిబిరంలో రక్త దానం చేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున వారిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి హస్టల్ విద్యార్థులకు సూర్యాపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో కోదాడ బిసి హస్టల్ విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పి.నాథన్‌రెడ్డి, కబడ్డీ పోటీల్లో, కోకో లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు, వి.సైదులు రన్నింగ్ పోటీలలో, ఆర్.సంతోష్, బి.భానుతేజ జిల్లా స్థాయిలలో మంచి ప్రతిభ కనబర్చినట్లు మండల విద్యాధికారి ఎండి సలీంషరీఫ్ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, బిసి హస్టల్ హెడ్‌కుక్ అనంత లక్ష్మి , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమతిలేని వలలతో చేపలు పడుతున్న జాలర్లు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** కృష్ణానదిలో అనుమతి లేకుండా లాగుడు వలలు తీసుకవచ్చి నదిలో చేపట వేట కొనసాగిస్తున్నారని, ఈ వలలో అన్ని రకాల చేపలు పడుతున్నాయని, కొన్ని చేపలను మాత్రమే తీసుకుని మిగతావాటిని నదిలోనే విసిరి వేస్తున్నారని, చనిపోయిన చేపలు ఒడ్డుకు చేరి దుర్వాసన వెదజల్లుతున్నాయని బుగ్గమాదవరం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణానదిలో చేపల వేట నిషేదించిన కొంతమంది వైజాగ్ నుండి జాలర్లను రప్పించి చేపలు పడుతున్నారని అన్నారు. చనిపోయిన చేపలు దుర్వాసన వెదజల్లుతుండటంతో మిషన్ భగీరథ పంపునీళ్ల వాసన వస్తున్నాయని, గతంలో గ్రామస్తులు అడ్డుకోగా ఇక్కడ వ్యాపారం చేయమనిచెప్పారని, మళ్లి ఇప్పుడు చేస్తూ సుమారు పది రోజులుగా పడుతున్న ఫిషరింగ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదని , ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని చేపల వేటకు వెళ్లేవారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాలల దినోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు అని, భారత దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం అనవాయితీను సోమవారం కోదాడలోని క్రాంతిఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేషాదారణలో ఆలంకరించి తోటి విద్యార్థులు పాఠాలు బోధించే తీరును వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు నేర్చుకుని విద్యార్థుల జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన కార్తీక మాస పూజలు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ రోడ్డులోని అతి పూరాతనమైన శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకోని గత నెల రోజులుగా నిర్వహించిన పూజలు సోమవారంతో పోలీ స్వర్గంతో ముగిసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ తెలిపారు. శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారికి ఆయన ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంలో నంది వాహనంపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయం చుట్టూ 21 ప్రదక్షణలు నిర్వహించారు. సోమవారం కావడంతో భక్తులు తెల్లవారుజామున నుండి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సహాయ అర్చకులు వలివేటి సాగర్ శర్మ, సిబ్బంది సతీష్, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని ఖాసీంపేటలోని బేతెస్థ మిని స్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్‌కరుణశ్రీల ఆధ్వర్యంలో సోమవారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది వృద్దులు, వితంతులకు బట్టలు పంపిణీ చేసి ప్రేమవిందు ఏర్పాటు చేశారు. అనంతరం అంతర్జాతీయ ప్రసంగికులు బిషప్ ఎం జాషువా ఎస్తేర్ రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు బోదనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ ఇరుగు శ్యాంసన్, ఇంజమూరి గాబ్రియేల్, జలగం జేమ్స్, యెషయా, ఏలీయా రాజు, ప్రభాకర్, క్రిస్టోఫర్, జాన్ ప్రకాష్, బాబురావు, లాజర్ పాల్గొన్నారు.

## ప్రజా పోరాటం తప్పదు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** లగచర్ల, దిలావర్‌పూర్ మాదిరిగా రామన్నపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను పూర్తి స్థాయిలో ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మరో ప్రజా పోరాటం తప్పదని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండి.రేహాన్‌లు తెలిపారు. అంబుజా సిమెంట్ పరిశ్రమను నిరసిస్తూ స్తానిక సుభాష్‌సెంటర్‌లో అఖిలపక్ష పార్టీలతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్తకంఠంగా వ్యతిరేకించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సాల్వేరు అశోక్, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు జెల్లా వెంకటేశం, ఎండి.జమీరొద్దిన్, అఖిలపక్ష పార్టీ నాయకులు ఫజల్‌బేగ్, కందుల హనుమంతు, పున్నా వెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎస్‌కె.చాంద్, నకిరేకంటి నరేందర్, నాజర్, సోములు, గురుకు శివ, ఆముద లక్ష్మ ణ్, మునికుంట్ల లెనిన్ పాల్గొన్నారు.

## ప్రాణదాతలు కండి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నెబోయిన నవీన్‌యాదవ్ జ్ఞాపకార్థంగా ఎర్రగడ్డ సెంటర్‌లో గురు యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ పెద్దలు కన్నెబోయిన జగన్, పిట్ట రాంరెడ్డి, మాదూరి సోమేశ్వర్‌రావు, వేముల సైదు లు, దయాకర్, అనిల్, బోడ సైదులు, మాంద్ర విష్ణు, పావని, జయప్రకాశ్, విష్ణు, నవీన్, శివకుమార్, చింతల నరేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలోని కేజీబీవీ కళాశాలలోని పిజిసిఆర్టి మాథ్స్ పోస్ట్ కాళీగా ఉన్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ సంతోషి తెలిపారు. సబ్జెక్టుకు అతిధి అధ్యాపకురాలి పోస్టుకు ఆసక్తిగల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పీజీ మ్యాథ్స్, బీఈడీ అర్హత ఉండాలని సూచించారు. కేజీబీవీ కళాశాలలో 3వ తేదీ నుండి 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ధ్రువీకరణ పత్రాలను జతపరచాలని కోరారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమల్ల విక్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాల మహానాడు డివిజన్ నాయకులు సోమవారం మృతుడి తల్లిదండ్రులు వెంకటమ్మ, వెంకయ్యలను పరామర్శించి తమ ప్రగాఢ సానుబూతిని తెలిపారు. అనంతరం పదివేల రూపాయల ఆర్థక సాయం అందించారు. బహుజన మేధావి జిల్లా కోఆర్డినేటర్ ఏకుల రాజారావు మాట్లాడుతూ విక్రం మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏకుల సురేష్, నియోజకవర్గం అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, అడ్వకేట్ నూనె సురేష్, పంబలి వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, చేపూరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ మర్రిగూడః** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు.మర్రిగూడ గ్రామానికి చెందినటువంటి గట్ల మాధవి భర్త శ్రీనివాసు కు రూ.28వేల సిఎం రిలీఫ్ అండ్ చెక్కను మాజీ సర్పంచి మాస నీలిమ చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి వెంకటపేట బాలయ్య లతో కలసి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్,ఎండి అశ్వక్,ఎడ్ల ముత్తయ్య,ఎలిమినేటీ సత్తిరెడ్డి,మేతరి శంకర్,సిలివేరు యాదయ్య పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనలో అపశృతి

**ప్రజాపక్షం/మోతె:** మండలంలో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. ర్యాలీలో బైక్ నడుపుతున్న ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు రోడ్డు ప్రమాదం జరగడంతో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన కార్యకర్తను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి 108 వాహనంలో చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.



# చదువుతో పాటు నాణ్యమైన ఆహారం




**ప్రజాపక్షం/మోటకొండూర్:** గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు ఆహారం కూడా అందించాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి అన్నారు. ఆమె సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తెలంగాణాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి వంట గది పరిశుభ్రత, వంట సామాగ్రి నాణ్యత పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వైద్య సౌకర్యాలపై సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి యాదయ్య, మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/మోతె:** ఆహార ధాన్యాలతో ఇథనాల్‌ను తయారు చేసే ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రాయిపహాడ్ గ్రామ శివారులో నిర్మాణం అవుతున్న ఇథనాల్ కెపనీని వ్యతిరేకిస్తూ కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాలు, విషవాయువులను వెదజల్లడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. ఈ ప్రాంత రైతులు బోరువాలుపై ఆధారపడి పంటలు సాగు చేసే పరిస్థితిని కోల్పోతారని తెలిపారు. ఈ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పోలేబోయిన కిరణ్, వెంకట్ రెడ్డి, ఉమేష్, నరసమ్మ, ముత్తయ్య, శాంతమ్మ, బాలాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 13వ రోజు సోమవారం స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎస్‌ఎస్‌వి.రమేష్ నేతాజి కూరగాయల మార్కెట్ వారు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, చల్లా కృష్ణ, నాయకులు గోదాల జానకిరాములు, రాంరెడ్డి, సుబ్బారెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, హరీష్, నవీన్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఏడో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి

**ప్రజాపక్షం/భువనగిరి:** పట్టణంలోని ఏడో వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆ వార్డు కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ అన్నారు. సోమవారం భువనగిరిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మంజుల రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నీటి అవసరాల కోసం కొత్త బోర్లను ఏర్పాటు చేసి నీటి కొరత లేకుండా చూడాలన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ఉన్న బోర్‌ను పూడ్చిచేయడం వల్ల నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు నూతన బోర్డును ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ ఉపకరణాలు అందజేత

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండలంలోని అన్నారం గ్రామంలోని ఎస్‌సి కమ్యూనిటి హాల్‌కు అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉపకరణాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అండం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటి హాల్‌కు రూ. 35వేలతో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, విద్యుత్ ఉపకరణాలు అందించినట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూక్, శ్యాంప్రసాద్, రాయుడు, యేసు, సతీష్, రాములు, వెంకన్న, ఆంధ్రయ్య, పోతురాజు పాల్గొన్నారు.





## అనాధలకు బాసటగా...

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్‌:** పేద ప్రజలకు నిరంతరం తోడుగా ఉంటూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ కి నేటితో మూడు సంవత్సరాలు పూర్తయి నాలుగో సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు మాట్లాడుతూ తన తండ్రి పగడాల కనకయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన, ఈ ఫౌండేషన్ బీద ప్రజలకు అండగా ఉండటమే కాకుండా, విద్యార్థులకు, అనాధలకు బాసటగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ మాద్గుల శిరీష, ట్రెజరరీ పగడాల కళ్యాణ్, జనరల్ సెక్రటరీ కిషన్, సెక్రటరీ జాల గణేష్, సభ్యులు చిక్కుల శివలింగం, పుష్ప, సైదులు, కొండయ్య, షేక్ గాలిబ్, మామిడి మహేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యను సంక్షోభంలోకి నెట్టారు



**ప్రజాపక్షం/దేవరకొండ:** గురుకుల, పాఠశాల విద్యను ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టడం జరిగిందని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, వేముల రాజులు అన్నారు. సోమవారం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా కొండభీమనపల్లి బిసి బాలుర గురుకుల పాఠశాల,మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకులను, దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బిఆర్ఎస్‌వి ఆద్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు నాగార్జున, శ్రీను, మిథున్, మండల అధ్యక్షులు లక్ష్మ ణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు మధు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. సత్యనారాయణ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందగా ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధాకిషన్ రావుతో పాటు పలువురు మృతదేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## గురుకులాలను భ్రష్టుపట్టిస్తున్నారు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలను టిఆర్ఎస్‌వి నాయకులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం మాజీ సిఎం కెసిఆర్ గురుకులాలను స్థాపిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని బ్రష్టుపట్టిస్తుందన్నారు. విద్యార్థులకు రక్షణ, నాణ్యమైన ఆహారం అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, నాయకులు నవీన్ కుమార్, శ్రావణ్ కుమార్, సురేష్, సందీప్, నాగరాజు, అశోక్, సందీప్, రామకృష్ణ పాల్గొన్నారు.